అంబేద్కర్ ఆశయసాధనకు కృషి చేయాలి

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నమస్కరిస్తున్న ఎంపీ కవిత

ఎంపీ కవిత

గూడూరు, ఏప్రిల్ 14: అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత అన్నారు. ఆదివారం మండలంలోని అప్పరాజుపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి ఆమె పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. బడుగు, బలహీన, గిరిజన బిడ్డలకు మార్గం చూపి వారికి ప్రత్యేక హక్కులు కల్పించి మహనీయుడు బాబాసాహెబ్ అని అన్నారు. కార్యక్రమంలో మూడు మోహన్, ముత్యం వెంకన్న, యుగేంధర్, చందర్ పాల్గొన్నారు. గూడూరు, పొనుగోడు గ్రామంలో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎంపీ కవిత అప్పరాజుపల్లి గ్రామంలో జరుగుతున్న గిరిజన జాతరలో అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు.

తొర్రూరు: అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి దయాకర్‌రావు

మహబూబాబాద్: అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్

మహబూబాబాద్ రూరల్: డాక్టర్లు, నర్సింగ్ ఆఫీసర్లకు మహనీయుల బుక్స్‌ను అందజేస్తున్న కిషన్‌నాయక్

నర్సింహులపేట: జయపురంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వివిధ సంఘాల నాయకులు

ప్రపంచ మేధావి అంబేద్కర్

- బడుగుల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు
- జిల్లావ్యాప్తంగా ఘనంగా బాబాసాహెబ్ జయంతి
- ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అధికారులు, రాజకీయ పార్టీలు, కుల సంఘాల నాయకులు

నమస్తే తెలంగాణ నెట్ వర్క్: బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని ఆదివారం జిల్లావ్యాప్తంగా నిర్వహించారు. ఊరూరా, వాడవాడలా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రపంచ మేధావి డాక్టర్ అంబేద్కర్ అని, ఆయన రచించిన రాజ్యాంగం బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు. జిల్లా కోర్టు ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్‌తోపాటు అదనపు కలెక్టర్ ఎం డేవిడ్, అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు కామ సంజీవరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వేర్వేరుగా నిర్వహించిన కార్యక్రమాల్లో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని పుష్పాంజలి ఘటించారు. అంబేద్కర్ రంచించిన రాజ్యాంగం బడుగుల జీవితాల్లో వెలుగులు నిం పిందన్నారు. మహబూబాబాద్ పట్టణంలోని ప్రభు త్వ జనరల్ వైద్యశాలలో గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోత్ కిషన్‌నాయక్ ఆధ్వర్యంలో డాక్టర్లు, నర్సింగ్ ఆఫీసర్లకు మహనీయుల బుక్స్‌ను అందజేశారు. ఇనుగుర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పప్పుల వెంకన్న ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వద్దిరాజు కిషన్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కురవి మండల కేంద్రంలో జడ్పీటీసీ బండి వెంకట్‌రెడ్డి, నేరడలో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు గుగులోత్ రవి, కురవిలో అంబేద్కర్ యువజన నాయకుడు దైద భద్రయ్య, తట్టుపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేసముద్రం మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బయ్యారం బస్టాండ్ సెంటర్‌లో గార్ల, బయ్యారం సీఐ రవికుమార్, కొత్తపేట, గౌరారం గ్రామాల్లో పలువురు ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా నర్సింహులపేట మండల కేంద్రంతోపాటు జయపురం, కొమ్ములవంచ, పెద్దనాగారం, నర్సింహాపురం బంజర గ్రామాల్లో పలువురు నాయకులు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పెద్దవంగర మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో ఆయా పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.దంతాలపల్లి, పెద్దముప్పారం, కుమ్మరికుంట్ల గ్రామాల్లో పలు సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిన్నగూడూరు మండలకేంద్రంలో వివిధ పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. నెల్లికుదురు మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి రాజకీయ పార్టీల నాయకులు, కుల, ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. డోర్నకల్ మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, సురేందర్ కుమార్, శరత్ బాబు, వార్డు కౌన్సిలర్ కొండేటి హేమ చంద్రశేఖర్ పూలమాల వేసి నివాళులర్పించారు.

బయ్యారం: అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సీఐ రవికుమార్

పెద్దవంగర : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఇనుగుర్తి: అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న వద్దిరాజు కిషన్ బ్రదర్స్

కురవి: అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న జడ్పీటీసీ వెంకట్‌రెడ్డి

దంతాలపల్లిలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మహబూబాబాద్: నివాళులర్పిస్తున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్

డోర్నకల్: అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

తొర్రూరు: జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

కేసముద్రం: విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అంబేద్కర్ యువజన సంఘం నాయకులు

చిన్నగూడూరు: మండల పరిషత్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంపీవో యాకయ్య

నెల్లికుదురు: అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ప్లాట్లు అమ్మబడును

★వరంగల్ ట్రైసిటికి హైవేలను ఆనుకొని ఉన్న మా వెంచర్లలో ప్లాట్లు తక్కువ ధరలలో అమ్మబడును. సంప్రదించవలసిన సెల్ నెం. 9701396797.
NTW-323041

FINANCIAL SERVICES

★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311979

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-323227

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

CHANGE OF NAME

★I, REHANA SULTANA W/o. AKBAR HUSSAIN MOHAMMED R/o. 14-7-20, CHAR BOULI Warangal TS Changed My Name As REHANA BEGUM, Henceforth Shall be Known As REHANA BEGUM
NT-339455

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్య

గూడూరు, ఏప్రిల్14: అప్పుల బాధతో ఉరేసుకొని యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గూడూరు మండలంలో ఆదివారం జరిగింది. ఎస్సై నగేశ్ కథనం ప్రకారం.. మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన బొంత వెంకటేశ్(35) బతుకుదెరువు నిమిత్తం కుటుంబంతో కలిసి హైదరాబాద్‌కు వెళ్లారు. చిరువ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్నారు. వెంకటేశ్ ఆర్థికంగా ఇబ్బందిపడుతూ తిరిగి కుటుంబంతో కలిసి గూడూరుకు వచ్చాడు. మళ్లీ హైదరాబాద్‌కు వెళ్లి వ్యాపారం చేసుకుంటున్నా అప్పులు పెరగడంతో ఆదివారం గూడూరుకు వచ్చాడు. ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతడికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. వెంకటేశ్ తండ్రి రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ముస్తాబవుతున్న ఆలయాలు

నర్సింహులపేట, ఏప్రిల్ 14: శ్రీరామనవమి వేడుకలను దేవాలయాలు సిద్ధమవుతున్నాయి. మండలకేంద్రంతోపాటు కొమ్ములవంచ, జయపురం, పెద్దనాగారం, రామన్నగూడెం గ్రామాల్లో సీతారాముల కల్యాణోత్సవాలకు దేవస్థాన కమిటీలు దేవాలయాలను ముస్తాబు చేస్తున్నాయి.

ఆర్థిక సాయం

కేసముద్రం, ఏప్రిల్14: మండలంలోని రాజీవ్‌నగర్ కాలనీకి చెందిన లకావత్ సురేశ్ తల్లి మంగి అనారోగ్యంతో మృతి చెందగా ఆయన స్నేహితులు ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు. 2012-13 విద్యా సంవత్సరంలో మండల కేంద్రంలోని చాణక్య హైస్కూల్‌లో10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు రూ.8వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో గొల్లపల్లి మహేందర్, బానోత్ రాజు, షేక్ ఫిరోజ్, నానబాల నవీన్, మహ్మద్ మౌలానా, వాంకుడోత్ బాలు, బానోత్ సుమన్, ఇస్లావత్ రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రథమ చికిత్సాలయాలపై దాడులు సరికాదు

తొర్రూరు, ఏప్రిల్ 14 : గ్రామాలు, పట్టణాల్లోని గ్రామీణ వైద్యుల ప్రథమ చికిత్సాలయాలపై దాడులు సరికాదని, గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం గుర్తింపునివ్వాలని ఆర్ ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ తొర్రూరు మండల గౌరవ అధ్యక్షుడు సింగారపు భీమయ్య, మండల అధ్యక్షుడు ధర్మారపు హనుమంతు కోరారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. గ్రామీణ వైద్యులు సంఘటితం గా ఉండి తమ హక్కుల సాధనకోసం ఉద్యమించాలన్నారు. ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ రాష్ట్ర అధ్యక్షుడు పీ వెంకన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు, మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనపురపు వెంకన్న ఆదేశాల మేరకు మే నెల మొదటి లేదా రెండో వారంలో తొర్రూరు డివిజన్ ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీని ఎన్నుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో సంఘం ఉపాధ్యక్షులు గడ్డం రాజమౌళి, గద్దల వెంకటేశ్, కొమ్మనబోయిన యాకయ్య, ఎండీ నజీర్, పెద్ది అనిల్, బందు శ్రీధర్, శ్రీనివాస్, యాకమల్లు, కొత్తపల్లి కిశోర్‌కుమార్, పీ శ్రీనివాస్, సందీప్, సలీమ్, రాము, రషీద్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు

బద్ది పోచమ్మకు ఘనంగా బోనాలు

గూడూరు, ఏప్రిల్14: గూడూరు మేజర్ గ్రామ పంచాయతీలో బద్ది పోచమ్మ ఆలయ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారికి ఆదివారం భక్తులు బోనాలు సమర్పించారు. స్థానిక శివాలయం వెనుక, పాకాల వాగు ఒడ్డున ఉన్న ఆలయంలో పోచమ్మతల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించి 3 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మొక్కులు చెల్లించుకున్నారు. అంతకుముందు స్థానిక సనాతన శివాలయంలో భక్తులు పూజలు, అభిషేకాలు చేశారు.

పోచమ్మ తల్లి ఆలయానికి బోనాలతో వస్తున్న భక్తులు



రైతులను సన్మానిస్తున్న కార్యదర్శి అమరలింగేశ్వరరావు

ఈ-నామ్‌తో రైతులకు మేలు

కేసముద్రం, ఏప్రిల్ 14: ఈ- నామ్ విధానంతో రైతులకు మేలు జరుగుతుందని మార్కెట్ కార్యదర్శి అమరలింగేశ్వరరావు అన్నారు. ఈ - నామ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం మార్కెట్‌లో రైతులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజ.. ఈ-నామ్ విధానం వల్ల రైతుల పంట ఉత్పత్తులకు అధిక ధర పలుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ అధికారులు రాజేంద్రప్రసాద్, కుమారస్వామి, జాఫర్, రాజా, రామ్మూర్తి, మధు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

14ఏండ్లలోపు పిల్లలు చదువుకోవాలి

ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మౌనిక

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 14 : 14ఏండ్లలోపు పిల్లలు తప్పనిసరిగా చదువుకోవాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మౌనిక అన్నారు. ఆదివారం పట్టణంలోని దైవ కృప అనాథాశ్రమంలో చిన్నారులకు న్యాయ చైతన్య సదస్సును నిర్వహించి పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పిల్లలకు భారత రాజ్యాంగం అనేక హక్కులను కల్పించిందన్నారు. వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్సై అరుణ, కోర్ట్ లైజర్ ఆఫీసర్ సంపత్‌రెడ్డి, కానిస్టేబుల్ రాంబాబు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి మౌనిక

బాధితుడికి బాల్యమిత్రుల బాసట

రెండు కాళ్లు కోల్పోయిన వ్యక్తికి ఆర్థిక సాయం

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 14 : రైలు ప్రమాదంలో రెండు కాళ్లు పోగొట్టుకున్న బాధితుడికి బాల్య మిత్రులు బాసటగా నిలిచారు. వివరాల్లోకి వెళ్తే.. మండల కేంద్రానికి చెందిన సాంబారి శ్రీనివాస్ హైదరాబాద్‌లోని ప్రైవేటు గార్మెంట్స్ కంపెనీలో పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. గత నెల 9న శాతవాహన ఎక్స్‌ప్రెస్‌లో ఇంటికి వస్తుండగా స్టేషన్‌ఘన్‌పూర్ రైల్వేస్టేషన్‌లో ప్రమాదవశాత్తు జారిపడ్డాడు. ఈ ఘటనలో శ్రీనివాస్ రెండు కాళ్లు కోల్పోయాడు. విషయం తెలుసుకున్న బాల్య మిత్రులు రూ. 83 వేలు పోగు చేసి ఆదివారం బాధితుడికి ఆర్థిక సాయం అందించారు. 33 ఏళ్ల క్రితం పదో తరగతి చదువుకున్న బాల్యమిత్రులు స్నేహితుడి దయనీయ స్థితిని గమనించి ఆర్థికంగా ఆదుకున్నందుకు బాధితుడు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. జీవితంలో కుటుంబం ఎంత ముఖ్యమో, స్నేహితులు కూడా అంతే ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సాంబారి సత్యనారాయణ, మంగు వేదప్రకాశ్, సముద్రాల సారంగపాణి, ఫసి, దొంతి వెంకటేశ్వర్లు, గట్టు మురళి, గట్టు మధు, చిలగాని విజయ్‌కుమార్, గట్టు శ్రీను, తిరుపతి, ప్రభాకర్, పార్శి భువనేందర్ పాల్గొన్నారు.